క్లుప్తంగా

కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

ఆదిలాబాద్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే గ్రామాల్లో ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జైనథ్ మండలం ఆనంద్‌పూర్, సాత్నాల మండలం సాంగ్వీ గ్రామానికి చెందిన పలువురు సోమవారం బీజేపీలో చేరారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఎంతో మంది బీజేపీలో చేరుతున్నారన్నారు. ఇందులో నాయకులు సుభాష్, రమేష్, అశోక్‌రెడ్డి, విశాల్, రాకేశ్‌రెడ్డి, రోహిదాస్, సురేష్, లచ్చన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

ఇచ్చోడ: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిఒక్కరూ తమ ఇంటి ముందు, ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తేజపూర్‌లో ర్యాపిడ్ ఫీవర్ సర్వే


మందులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

నేరడిగొండ: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని తేజపూర్‌లో సోమవారం ర్యాపిడ్ ఫీవర్ సర్వే, మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఈవో పవా ర్ రవీందర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. అంతకుముందు వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఎంఎల్‌హెచ్‌పీ వైష్ణవి, ఏఎన్‌ఎం రాణి, ఆశ కార్యకర్త భూలక్ష్మి పాల్గొన్నారు.

భీంపూర్: మండలంలోని అంబుగాం, టేకిడి రాంపూర్ గ్రామాల్లో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు రూహిదాస్, మేఘ, సంధ్యారాణి, సరస్వతి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

నేరడిగొండ: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. మాతా, శిశు ఆరోగ్యం, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. సమావేశంలో హెచ్‌ఈవో పవార్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

టీబీ నివారించవచ్చు

బజార్‌హత్నూర్: టీబీని వెంటనే గుర్తించి చికిత్స తీసుకుంటే నివారించవచ్చని జిల్లా టీబీ నివారణ అధికారిని సుమలత అన్నారు. సోమవారం మండల కేంద్రంలో టీబీ నివారణకు చికిత్స తీసుకుంటున్న మండలానికి చెందిన 41 మందికి కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శిల్పా, హెచ్‌ఈవో సూర్యప్రకాశ్, రేడియో గ్రాఫర్ దయనంద్, అరుణ్, రవీందర్, ఏఎస్‌ఎం గంగుబాయి పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్లు

ఆదిలాబాద్‌టౌన్: సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి మిగిలి ఉన్న ఎస్సీ సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అరుణ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 30లోగా జిల్లా కేంద్రంలోని పోలీస్ కాలనీ ఉన్న కళాశాలలో నేరుగా సంప్రదించాలని పేర్కొన్నారు. వివరాల 87900 09838 ఫోన్ చేయాలని కోరారు.

ఫసల్‌బీమా అమలయ్యేనా?


అర్లి(టి)లో వరదలతో దెబ్బతిన్న పత్తి (ఫైల్)

- ఆరేళ్లుగా నిలిచిన బీమా పథకం
- పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- అధిక వర్షాలు, వరదలతో నష్టపోతున్న రైతులు

తాంసి: రైతులు సాగు చేసిన పంటలకు బీమా చేస్తే పంటలు ప్రకృతి వైపరీత్యాలు అధిక వర్షాల వలన నష్టపోతే పరిహారం అందే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడంతో వరదలతో పాటు ప్రకృతి విపత్తుల వలన పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. గత ఆరేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా పంటల బీమా అమలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా పథకాన్ని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై దాదాపుగా రెండు నెలలు పూర్తయింది. ఇప్పటి వరకు పంటల బీమాపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

తాంసి, భీంపూర్‌లో 50 వేల ఎకరాల్లో సాగు..

తాంసి, భీంపూర్ ఉమ్మడి మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 50 వేల ఎకరాలకు పైగా పంటలు సాగు చేస్తున్నారు. సుమారుగా 35 వేల ఎకరాల్లో పత్తి, 10వేల ఎకరాల్లో సోయా, 5 వేల ఎకరాల్లో కంది, ఇతర పంటలు సాగు చేస్తున్నారు. రైతులు సాగు చేసిన వివిధ పంటలు ప్రస్తుతం ఆశాజనకంగా ఉన్నాయి. కానీ ప్రతీ ఏటా పంటలు చేతికొచ్చే సమయంలో కురిసే అకాల వర్షాలు, వరదలతో పంట దెబ్బతింటున్నాయి. పంట నష్టం జరిగినప్పుడు బీమా లేక రైతులకు ఎలాంటి పరిహారం అందడం లేదు.

పెన్‌గంగ వరదతో..

తెలంగాణ, మహారాష్ట్రకు సరిహద్దుగా ప్రవహిస్తున్న పెన్‌గంగ నది వరదనీటి ప్రవాహంతో పెన్‌గంగ పరివాహక రైతులు నష్టపోతున్నారు. భీంపూర్ మండలంలోని పలు గ్రామాల గుండా ప్రవహిస్తున్న పెన్‌గంగ వర్షాకాలంలో ఉప్పొంగి ప్రవహిస్తుంది. వరద నీరు పంటచేల నుంచి ప్రవహించడంతో భూమి కొతకు గురై, పంటలు దెబ్బతింటున్నాయి. పెన్‌గంగ వెంట ఉన్న గుబిడి, అంతర్గాం, గొముత్రి, వడూర్, గొల్లఘాట్, అర్లి(టి), తాంసి(కె) గ్రామాల శివారులో ప్రతి ఏటా వరదనీరు చేరి పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. దీంతో పరిహారం అందక రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తే పరిహారం అందే అవకాశం ఉంటుంది. వెంటనే ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

రాష్ట్రంలో అమలు చేయాలి



రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలి. అకాల వర్షాలు లేదా ఇతర విపత్తుల వలన పంటలు నష్టపోతే రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తే రైతులకు అన్ని విధాలుగా మేలు జరిగే అవకాశం ఉంది.

– సామ సంతోష్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు

రైతులను ఆదుకోవాలి



అకాల వర్షాలు, వరదలతో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. ప్రతి ఏటా వర్షాకాలంలో అధిక వర్షాలు, వరదలతో పంటలు దెబ్బతింటున్నాయి. దీంతో రైతులు నష్టపోతున్నారు. ఫసల్ బీమా అమలు చేస్తే రైతులకు మేలు జరుగుతుంది. పంటలు నష్టపోయిన సమయంలో పరిహారం అందుతుందనే ధీమాతో రైతులకు ఉంటుంది.

– చిల్కూరి ఉమాకాంత్, భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు, తాంసి

గ్రంథాలయాల డిజిటలైజేషన్‌కు కృషి


చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఆదిలాబాద్: జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసేందుకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ మల్లెపూల నర్సయ్య అన్నారు. సోమవారం తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం నాయకులు ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం వారికి కావాల్సిన సిలబస్, సమాచారం అందుబాటులోకి తెచ్చేందుకు జిల్లాలోని అన్ని గ్రంథాలయాల డిజిటలైజేషన్‌కు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠకుల కోసం అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూస్తానన్నారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన నర్సయ్యను జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్‌గా నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రామారావు, అసోసియేట్ అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు రాజేష్, వామన్ రావు, అరుణ, అనిల్, రోడ్డ శ్రీనివాస్, చంద్రశేఖర్, జైపాల్ పాల్గొన్నారు.

తలమడుగు: జిల్లాలోని ప్రతీ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రంథాలయ శాఖ కార్యాలయాన్ని పరిశీలించారు. ప్రతిఒక్కరూ చదువుకున్నప్పుడే సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచం నడుస్తుందని, కష్టపడి చదివి ఉన్నతంగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోకగణేష్ రెడ్డి, నల్ల పద్మక్క రెడ్డి, సీఈవో మోతే శ్రీనివాస్, సునీత, పిడుగు అభిరామ్ రెడ్డి, కళ్యాణం రాజేశ్వర్ పాల్గొన్నారు.

'సోయం' నాయకత్వంలో సమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న తానాజీ

ఆదిలాబాద్: రాజ్‌గోండ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు నాయకత్వంలో ఆదివాసీల సమస్యలు పరిష్కారం అవుతాయని సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుర్సెంగ తానాజీ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. సోయం బాపూరావు ఎంపీగా, ఎమ్మెల్యేగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారని పేర్కొన్నారు. సమావేశంలో సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమ్ర శ్యామ్ రావు, కుమ్ర జంగు పటేల్, కుమ్ర రాజు పటేల్, అర్క శేషారావు, ఆత్రం పరశురాం, చాకటి సునీల్, మెస్రం చిత్రు, మడావి బాపూరావు పాల్గొన్నారు.

'హామీలను విస్మరించిన కాంగ్రెస్'


నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సాత్నాల: కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. స్థానిక సీతారామ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయకులు సమస్యలు తీర్చమని స్థానిక ఎమ్మెల్యేను కలవడానికి వెళ్లిన ప్రజలతో ప్రభుత్వం మనది లేదని మాట్లాడి, చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలను స్థానిక సంస్థల ఎన్నికల ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్‌లు యాసం నర్సింగ్ రావు, మెట్టు ప్రహ్లాద్, దేవన్న, బుచ్చన్న, వేణు యాదవ్, ఉగ్గే విట్టల్ పాల్గొన్నారు.

'ఎన్నికల లబ్ధి కోసమే తప్పుడు ప్రచారం'



మాట్లాడుతున్న భోజారెడ్డి

కై లాస్‌నగర్: స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే బీఆర్‌ఎస్ నాయకులు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. సోమవారం ప్రజాసేవభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇచ్చోడలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిర్వహించిన జాబ్‌మేళా బీఆర్‌ఎస్ మేళాను తలపించిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే 60 వేలకు పైగా ఉద్యోగాలను కల్పించిందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే ఉద్యోగాలపై అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌కు ప్రజలకే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు


సుభాష్ యాకరన్‌ను సన్మానిస్తున్న ఆడే గజేందర్

నేరడిగొండ: గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి సుభాష్ యాకరన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తీర్చడం ద్వారా పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు మండల, గ్రామ కన్వీనర్లుగా పని చేయాలని, రానున్న రోజుల్లో వారికి పార్టీలో, ప్రజల్లో మంచి పేరు వస్తుందన్నారు. అనంతరం పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి సుభాష్ యాకరన్‌ను ఆడే గజేందర్ శాలువాతో సన్మానించారు. సమావేశంలో నాయకులు బొడ్డు గంగారెడ్డి, సత్యవతి కోటేష్, ఆడే వసంత్ రావు, అశోక్, కల్యాణం రాజేశ్వర్, బద్దం పోతారెడ్డి రెడ్డి, లక్ష్మణ్, ముస్తఫా, రమేశ్ బత్తుల, ఆడే శీల, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ఇంద్రవెల్లి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సంస్కృతిక సారథి కళాబృందం కళాకారులు అన్నారు. డీపీఆర్‌వో ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని నిజాంగూడ కళాజాత ప్రదర్శన ద్వారా సీజనల్ వ్యాధులు, పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కళాకారులు కుమ్ర నగేష్, చహకటి రవి, గుంజల రమేశ్, గట్టు వెంకట్‌రావ్, రాథోడ్ శంకర్, ఆత్రం గోవింద్, రాజలింగు, మెస్రం మురళి, నర్సమ్మ, శ్రీలత, దుర్పతబాయి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న సీఐ ప్రభాకర్

నార్నూర్: మహిళలు, విద్యార్థినులు, యువతులపై వేధింపులు పెరిగాయని, వాటిని అరికట్టేందుకు పోలీస్‌శాఖ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని సీఐ ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు భద్రతపై అవగాహన కల్పించారు. మీ భద్రత మా బాధ్యత క్యూ ఆర్ కోడ్ తో ఉన్న స్టిక్కర్‌ను ఆటోలకు అతికించారు. కార్యక్రమంలో ఎస్సై అఖిల్, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఫెరోజ్ ఖాన్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

విత్తనాలు మొలకెత్తలేదని ఆందోళన


పంటను పరిశీలిస్తున్న ఏఈవో

తలమడుగు: సోయాబీన్ విత్తనాలు మొలకెత్తలేదని రైతు నరసింహులు ఆందోళన చేశాడు. మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన గోనెల నరసింహులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం సోయాబీన్ విత్తనాలను కొనుగోలు చేశాడు. ఒక్క బ్యాగు ధర రూ.3200 కాగా.. 16 వేల రూపాయలు వెచ్చించి ఐదు బ్యాగులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపాడు. నాలుగు ఎకరాలలో సోయాబీన్ విత్తనాలను విత్తుకోగా.. మొలకెత్తలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో వ్యవసాయశాఖ అధికారులకు, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలకు సమస్య విన్నవించాడు. అధికారులు పంటపొలాన్ని పరిశీలించి విత్తనాలు మొలకెత్తలేదని గుర్తించారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి

సాత్నాల: యూరియా కొరత లేకుండా చూడాలని తహసీల్దార్ రాజేశ్వరి రాథోడ్ అన్నారు. సోమవారం భోరజ్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ సీడ్స్ షాప్, గిమ్మ గ్రామంలోని సీడ్స్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల్ ఫర్టిలైజర్ టాస్క్ టీం ఆధ్వర్యంలో తనిఖీలు చేపడుతున్నామన్నారు. స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీఏ మమ్మద్ అష్రాఫ్, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి


భోజనాన్ని పరిశీలిస్తున్న మహేశ్

నేరడిగొండ: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిప్యూటీ తహసీల్దార్ బి.మహేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పలు రికార్డులతో పాటు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంట గదిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు పాటించాలని పేర్కొన్నారు. ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

ఇచ్చోడ: రాష్ట్రంలో పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులను అన్నివిధాలా ఆదుకోవాలని రైతు స్వరాజ్యవేదిక జిల్లా అధ్యక్షుడు సంగెం బొర్రన్న డిమాండ్ చేశారు. సోమవారం ఇచ్చోడలో మాట్లాడారు. కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇవ్వాలన్నారు. భూ యజమానులతో పాటు కౌలు రైతులకు రైతుభరోసా ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటి వరకు దీని గురించి మాట్లాడడం లేదన్నారు. రైతు ఆత్మహత్యల్లో 65 శాతం కౌలు రైతుల ఆత్మహత్య చేసుకుంటున్నారని వెల్లడించారు.

హెపటైటిస్‌పై అవగాహన కల్పించాలి

ఇంద్రవెల్లి: హెపటైటిస్ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఇంద్రవెల్లి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సిబ్బందితో సమావేశమై హెపటైటిస్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెపటైటిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. వ్యాధిని ముందస్తుగా గుర్తించి వ్యాధి నిర్మూలన కోసం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పూజిత, వసంత్‌రావ్, వైద్య సిబ్బంది నిరంజన్, గోకుల్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లిలో వైద్య శిబిరం

బజార్‌హత్నూర్: మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ భీంరావ్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం న్విహించారు. 48 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎస్ సుశీల, సూపర్‌వైజర్ ఉల్లారాణీ, హెల్త్ అసిస్టెంట్ రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యత సాధించాలి

ఇచ్చోడ: ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులు వృత్తిశిక్షణలో మరింత నైపుణ్యతను సాధించాలని మేడిగూడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత అన్నారు. ఐశ్వర్య, అరుణ, బానుప్రియ, మౌనిక, అఖిల ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు తయారు చేసిన పలు రకాల అల్లికలు, ఫ్లవర్ బొకేలు సోమవారం ఆమె పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతీ విద్యార్థి ఖాళీ సమయంలో వివిధ రకాల వస్తువులు తయారు చేయడం నేర్చుకోవాలన్నారు.

సంక్షిప్త వార్తలు

భవన యజమానికి జరిమానా

కై లాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలో రోడ్లపై చెత్త పడేస్తున్న వారిపై బల్దియా పారిశుద్ధ్య అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ బైరి శంకర్ తన సిబ్బందితో కలిసి వ్యాపార, వాణిజ్య ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. సోమవారం భుక్తాపూర్‌లో ఓ భవనం ఎదుట చెత్త కుప్పలు కనిపించాయి. దానిపై ఆరా తీయగా భవనం ఒక వైద్యుడిదని తెలుసుకుని సదరు యజమానికి రూ.500 జరిమానా విధించారు.

రోడ్డు నిర్మాణానికి అనుమతివ్వాలి

ఆదిలాబాద్‌టౌన్: బేల మండలంలోని గణేష్‌పూర్ నుంచి రాయ్‌పూర్ గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్ పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అత్యవసర సమయంలో, వ్యవసాయ పనుల కోసం వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

బదిలీల ప్రక్రియ కొనసాగించాలి

సాత్నాల: హడ్ హాక్ పదోన్నతులు చేపడుతూ బదిలీల ప్రక్రియ కొనసాగించాలని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒడ్నేల రాజశేఖర్ అన్నారు. సోమవారం భోరజ్, జైనథ్ మండలాల్లో వివిధ పాఠశాలలు పర్యటిస్తూ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సునీల్ చౌహాన్, గోమంత్ రెడ్డి, విలాస్, నారాయణ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

బోథ్: తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం బోథ్ నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థులతో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. 'తెలంగాణ సాధనకు విద్యార్థి పరిషత్ అండగా నిలిచి, ప్రశ్నించే గొంతుగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో రాము, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు ఆహ్వానం

బోథ్: బోథ్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో సీఈసీ, ఎంఈసీలో మిగిలిపోయిన సీట్లకు ఆగస్టు 7న కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు. అలాగే 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఎకనామిక్స్ బోధించే పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

జైనథ్: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో పాఠశాల విద్యార్థులకు సోమవారం సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుప్రియ, ఉపాధ్యాయులు సరిత, నారాయణ, గంగమ్మ, మనోజ్, అశోక్, విట్టల్, భూమారెడ్డి పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందజేత

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని పాత హౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన దివ్యాంగ విద్యార్థి ప్రణీత్‌కు సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి సోమవారం వీల్‌చైర్ అందజేశారు. నారాయణ రెడ్డి, రమణ, విఠల్ రెడ్డి, హరినివాస్, సురేందర్, దినేష్, విపుల్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

బోథ్: బోథ్ పట్టణ బ్రాహ్మణ మహిళా సంఘం ఎన్నికలను సోమవారం నిర్వహించారు. అధ్యక్షురాలిగా మంజుల దేశ్‌పాండే, ఉపాధ్యక్షుడిగా ఉమా బొందిడి, కవిత దేశ్‌పాండే, కోశాధికారిణిగా బొర్ర నాగజ్యోతి, కార్యదర్శిగా విజయ దేశ్‌పాండే, సంఘ సలహాదారులుగా పుష్ప దేశ్‌పాండే, అంతుభట్ల శ్రీదేవి, నమలికొండ శ్రీదేవి, ఎల్కూచి దీప, అంతుభట్ల జాహ్నవి, భావనలను ఎన్నుకున్నారు. న్యాయ సలహాదారులుగా వామన్ రావు దేశ్‌పాండే, మోహనరావులను ఎన్నుకున్నారు.

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన దిశగా కష్టపడి చదవాలని పొగాకు నియంత్రణ విభాగం సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని బంగారుగూడ కేజీబీవీలో అవగాహన కల్పించారు. ప్రణాళికబద్ధంగా ముందుకు సాగితే విజయం సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో చిరంజీవి, కేజీబీవీ ప్రత్యేకాధికారి జాదవ్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్ దొంగ అరెస్ట్

ఆదిలాబాద్‌టౌన్: ద్విచక్ర వాహనం చోరీకి పాల్పడిన దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు. ఇంద్రవెల్లికి చెందిన కృష్ణ ఇటీవల జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో బైక్ పార్కింగ్ చేశాడు. తిరిగి వచ్చి చూసే సరికి వాహనం కనిపించకుండా పోయింది. టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బేల మండలంలోని డోప్టాలలో నివాసం ఉంటున్న మహారాష్ట్రలోని భోకర్ తాలుకా తిర్పెన్‌కు చెందిన జంగంవార్ ప్రతీక్ బైక్ దొంగలించాడు. నిందితుడిని సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

ఆవు దాడిలో వృద్ధుడికి గాయాలు

బోథ్: బోథ్ పట్టణంలో ఆవు దాడిలో రాథోడ్ విఠల్ అనే వృద్ధుడికి గాయాలయ్యాయి. పట్టణంలోని 14వ వార్డులో విఠల్‌పై ఆవు ఆకస్మికంగా దాడి చేసింది. దీంతో ఆయనకు కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు స్థానిక సీహెచ్‌సీ ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థుల ప్రతిభ

బజార్‌హత్నూర్: మండలంలోని జాతర్ల ఆదర్శ క్రీడా పాఠశాల విద్యార్థులు సోమవారం ఆదిలాబాద్ పట్టణంలో ఇందిర ప్రియదర్శిని క్రీడా మైదానంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అండర్ 16 విభాగంలో లాంగ్‌జంప్ విభాగంలో కార్తీక్ గోల్డ్ మెడల్, ఇంద్రభాన్ షాట్‌పుట్, జావెలిన్‌త్రో విభాగాల్లో గోల్డ్‌మెడల్ సాధించారు. అండర్ 14 విభాగంలో జకేశ్ 600 మీటర్ల రన్నింగ్, జావెలిన్‌త్రోలో గోల్డ్‌మెడల్, అండర్ 12 విభాగంలో తరుణ్ 60 మీటర్ల అథ్లెటిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించారు.